ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల జిల్లా వార్తలు

5★★

సోమవారం 26 ఫిబ్రవరి 2024



కన్నుల పండువగా రథోత్సవాలు 7లో..

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి 8లో..



# యాసంగికి బీమా లేనట్లేనా..?

- పంటల బీమాపై ప్రభుత్వం కసరత్తు
- రైతుల వారీగా వివరాల సేకరణ
- వచ్చే వానాకాలం సీజన్‌లో అందే అవకాశం
- జిల్లాలో 3.10 లక్షల ఎకరాల్లో సాగు

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో పంటల బీమాలో మార్పు చేసే దిశలో ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రకృతి విపత్తుల కారణంగా పంట లు కోల్పోయి నష్టపోతున్న రైతులకు సాంత్వన లభించనుంది. ఇందుకు ప్రభు త్వం పంటల బీమా వర్తింప జేసేందుకు వీలు గా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. మూడేళ్లుగా బీఆర్ ఎస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయ లేదు. అయితే ప్రతి ఏటా ఏదో ఒక సీజన్‌లో అకాల వర్షా లు, వడగళ్లతో పంటలకు నష్టం వాటిల్లుతోంది. దీన్ని కొంత లో కొంత పరిహారం రూపంలో పూడ్చి రైతుకు అండగా ఉండేందుకు ప్రస్తుత సర్కారు చర్యలకు పూనుకుంది. ఇం దుకు అవసరమయ్యే కార్యచరణపై జిల్లా స్థాయిలో అధి కార యంత్రాంగం లెక్కలు తీస్తోంది. రైతులు ప్రధానంగా ఏయే పంటలను సాగు చేస్తారు. ఎక్క డ ఎలా నష్టపోతు న్నారు. అనే దానిపై పాత రికార్డులను తీస్తున్నారు. ఇది ఇప్పటికప్పుడు కార్యరూపం దాల్చే అవకాశం కనిపించడం లేదు. ఎందు కంటే ఇప్పటికే యాసంగి పంటలు వేశారు. యాసంగిలో మినహాయిస్తే వచ్చే వానాకాలం వరకు కార్య రూపం దాల్చితే తమకు ప్రయోజనం చేకూరుతుందని బాధిత రైతులు భావిస్తున్నారు.

### జిల్లాలో పంటల సాగు ...

జిల్లాలో యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు రైతులు సుమారు 3,10,249 ఎకరా లల్లో వివిధ పంటలను సాగు చేస్తు న్నారు. జిల్లా సాధారణ సాగు 3,40,000 ఎకరాలు కాగా ఇప్పటివరకు సుమారు 90 శాతం మేర పంటలు సాగు అవు తున్నాయి. ఇందులో ప్రధానంగా వరి, మొక్క జొన్న, జొన్న, నువ్వు పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలో వరి 2,78,817 ఎకరాల్లో సాగు చేస్తుండగా మొక్కజొన్న 27,014 ఎకరాలు, జొన్న 1,056 ఎకరాలు, అనుములు 20 ఎకరాలు, శనగలు 135 ఎకరాలు, పెసర 90 ఎకరాలు, పల్లి 554 ఎకరాలు, ఆవాలు 236 నువ్వులు 1,706 ఎకరాలు, చెరుకు 338 ఎకరాలు, ఇతర వివిధ పంటలు 283 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

### గత యాసంగిలో వడగళ్ల వానతో జరిగిన నష్టం..

జిల్లా వ్యాప్తంగా గత యేడాది యాసంగి సీజన్ లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు, వడ గళ్ల వాన వల్ల రైతులు వివిధ పంటలను భారీగా నష్టపోయారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత యేడాది మార్చిలో కురిసిన అకాల వర్షాల వల్ల 374 మంది రైతులకు చెందిన వరి, మొక్కజొన్న, నువ్వు తదితర పంటలు 522.2 ఎకరాల్లో నష్టపోయినట్లుగా వ్యవసాయ అధికారులు గుర్తించారు.

అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 4,606 ఎకరాల్లో మామిడి పంటకు నష్ట వాటిల్లినట్లు ఉద్యానవన శాఖ అధికారులు గుర్తించారు. ఇందులో మేడిపల్లి మండలంలో 328 ఎకరాలు, మల్యాలలో 254 ఎక రాలు, కథలాపూర్‌లో 156 ఎక రాలు, కోరుట్లలో 140 ఎకరాలు, కొడిమ్యాలలో 98 ఎకరాలు, మల్లాపూర్‌లో 86 ఎకరాలు, జగత్యాల రూరల్‌లో 600 ఎకరాలు, రాయికల్‌లో 1,000 ఎకరాలు, సారంగ పూర్ లో 300 ఎకరాలు, బీర్‌పూర్‌లో 150 ఎక రాలు, ధర్మపురిలో 180 ఎకరాలు, బుగ్గారంలో 132 ఎకరాలు, పెగడపల్లి లో 456 ఎకరాలు, గొల్లపల్లిలో 374 ఎకరాలు, వెల్గ టూరులో 242 కరాలు, ఎండపల్లిలో 110 ఎకరాల్లో మామిడి నష్టపోయినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

### రైతు యూనిట్‌గా పరిశీలన...

పంటల బీమా ఇదివరకు జిల్లా, మండల యూనిట్‌గా ఉండగా దాన్ని గ్రామాల వారీగా మార్చారు. అది పంట ల వారీగా గుర్తించి ఇవ్వడం మొదలు పెట్టారు. ఇందులో కూడా నష్టపోయిన పంటలకు పూర్తిగా న్యాయం జరగడం లేదని భావించి.. ఈ సారి రైతు యూనిట్‌గా బీమా పథకం తెచ్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం సూచనా ప్రాయంగా వెల్ల డించింది. ఇందు కోసం వ్యవసాయ శాఖ అవస రమైన కసరత్తును మొదలు పెట్టింది. బీమా కోసం రైతు తనవంతుగా నామమాత్రం ప్రీమియం చెల్లిస్తే మిగతాది ప్రభుత్వమే కట్టేలా ప్రణాళికలు సిద్ధం చే స్తు న్న ట్లు తెలుస్తోంది. ప్రకృతి విపత్తులు వస్తే వ్యవసాయ శాఖ అధికారులే బీమా కంపెని ప్రతినిధులతో కలిసి సందర్శించి నష్టం అంచనా వేస్తారు. అప్పుడే సరయి న పరిహారం ఇచ్చేందుకు వీలవుతుందని భావిస్తు న్నారు. ఇప్పటికే యాసంగి సీజన్ జోరం దుకోవ డంతో వచ్చే వానాకాలం నాటికి ఈ పథకాన్ని ఆచ రణలోకి తెచ్చేందుకు చర్యలకు ఉపక్ర మిస్తున్నారు.

### ప్రకృతి వైపరీత్యాలతో నష్టం...

కేంద్ర ప్రభుత్వం 2016-17 యాసంగి నుంచి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలులోకి తీసుకువచ్చింది. గతంలో ఉన్న బీమా పాల సీలతో రైతులకు పెద్దగా ఉపయోగం లేకపోవడంతో అనేక సంస్కరణలు చేసి ప్రధాని మోదీ ఈ కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. ఇది రాష్ట్రంలో 2019-20 వరకు కొనసాగింది. దీనిద్వారా ఆశించిన ప్రయోజనం కలగడం లేదని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భావించి పక్కన పెట్టారు. ఇందులో రైతుల కంటే బీమా కంపెనీలకే ఎక్కువ లబ్ది చేకూరుతోందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. దాని స్థానంలో కొత్తగా బీమా పథకం అంటూ ఏదీ రాలేదు. దీంతో రైతులు పంట నష్టపోయిన ప్పుడు అప్పటిక ప్పుడు ప్రభుత్వం పెద్దల నిర్ణయం వైపు చూడాల్సి వచ్చేది. గత ఏడాది అ కాల వర్షాలతో పంటలు దెబ్బ తిన్నప్పుడు సర్కారు ఎకరానికి రూ. 10 వే ల పరిహారం ఇస్తామని ప్రకటించినా పూర్తి స్థాయిలో అమలు చేయలే దు. అదే బీమా కంపెనీలుంటే ప్రశ్నించే అవకాశం ఉండేదని రైతులు వాపోతున్నారు.

### ఏయేటికి ఆ యేడు భారీ నష్టం...

ఏయేటికి ఆ యేడు జిల్లాలో పలు ప్రాం తాల్లో కురిసిన వడగళ్ల వాన వల్ల భారీగా పంట నష్టం వాటిల్లుతోంది. వేల సంఖ్యలో రైతులు నష్టపోయినట్లు అంచనాలు న్నాయి. జిల్లాలో సాగు చేసిన మామిడి, మొక్క జొన్న, వరి, జొన్న, సోయాబిన్, శనగ తదితర కూరగాయలు దెబ్బ తిన్నాయి. మామిడి పంట దెబ్బతింది. ఆయా పంటల సాగు కోసం ఎకరాకు సుమారు రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. పం టలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు అప్పుల పాలయ్యారు. అప్పట్లో ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల వంతున పరిహారం అందిస్తామని చెప్పినా చేతులెత్తేసిందని రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు పంట బీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

**జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్**



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. ఆదివా రం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో మానస ఎక్స్‌లెన్స్ స్కూల్ పదో తరగ తి విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినలిపల్లి శ్రీధ ర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రావు, డైరెక్టర్లు హరిచరణ్ రావు, మౌనిక రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్, ఎంఈవో గాయ త్రి, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రభుత్వ ఉపాధ్యా యులు నీరజ, మద్దెల సరోజన, అయిత అనిత, పాఠశాల ఉపాధ్యాయులు, వి ద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్యోతి హై స్కూల్‌లో విద్యార్థుల హంగామా

**ఆకట్టుకున్న వీడ్కోలు ఉత్సవం**



నృత్య ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జ్యోతి హై స్కూల్ వి ద్యార్థులు ఆటా పాటలతో హంగామా చేశారు. ఆదివారం పట్టణంలోని జ్యోతి హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఐటీ అకాడమీ హార్ట్ బీట్ 2కే 24 పదవ తరగతి విద్యార్థులకు వీ డ్కోలు ఇచ్చిన సందర్భంగా దూందాం జరిపారు. మెమొరీస్ పేరిట ప్రదర్శిం చిన వీడియో, పుస్తకం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చే త కంటతడి పెట్టించాయి. పాఠశాల నిర్వాహకులు, అతిథులు హాజరై విద్యా ర్థులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హ రిచరణ్ రావు, మౌనిక, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, చాంబర్ ఆఫ్ కా మర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గాజుల రాజేం దర్, పీఆర్‌టీయూ జిల్లా సెక్రటరీ ఆనంద్ రావు, టీపీయూఎస్ అధ్యక్షు డు దేవయ్య, టీఆర్‌టీఎఫ్ అధ్యక్షుడు సురేశ్, డీటీఎఫ్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, ప్రము ఖ న్యాయ వాది లక్ష్మీనారాయణ, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్, రజిత, అజిత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేవాలాల్ కమిటీ చైర్మన్‌గా రవినాయక్

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 25 : కోరుట్ల నియోజక వర్గ సంత్ సేవా లాల్ మహరాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మండలంలోని పాటిమీది తండా గ్రా మానికి చెందిన జరుపుల రవి నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యు లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత మండల ప్రజా పరిషత్ కార్యా లయ ఆవరణలో ఎన్నికలను నునవాత్ రాజు, జరుపుల రాయల్‌నాయక్, గు గ్లావత్ శివాలాల్‌నాయక్, భీంరాజ్‌నాయక్, వసంత్, సుధాకర్, ప్రసాద్ నిర్వ హించారు. నూతన అధ్యక్షుడిగా జరుపుల రవినాయక్‌తో పాటు పాలక వర్గా న్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు, సభ్యులు తెలిపారు. నూతన క మిటీని సభ్యులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి అభినం దించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ మెట్‌పల్లిలో సేవాలాల్ మహరాజ్ మందిరం నిర్మాణానికి పాటుపడుతానని, అధ్యక్షుడిగా ఎన్నికకు స హకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జరుపుల బుజ్జిగోవింద్‌నాయక్, జాముని రాములునాయక్, శంకర్‌నాయక్, ఎర్రపూర్ సర్పంచు రాజునాయక్, సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో బీపీ పరీక్షించుకుంటున్న అడ్లూరి

ధర్మపురి, ఫిబ్రవరి 25 : ధర్మపురి పట్టణంలోని కాశె ట్టివాడలో జగిత్యాల ఆపెక్స్, శ్రీవాణి ఐ కేర్ ఆస్పత్రి సహ కారంతో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చీపురు శె ట్టి రాజేష్, కాశెట్టి వాడ మిత్రబృందం ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రా రంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ముత్తినేని ప్రమో ద్ కుమార్, మసీయొద్దిన్ పర్వేజ్, పేషంట్లకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్ర మంలో కాశెట్టివాడ మిత్ర బృందం, ధర్మపురి కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భోళా శంకరుడి జాతర మహోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

భీమారం, ఫిబ్రవరి 25: మండలంలోని ఈదుల లిం గంపేట గ్రామంలో భోళా శంకర స్వామి జాతర మహో త్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చు ట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతర మహోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అం దజేశారు. అలాగే వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చై ర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, లోక బాపురెడ్డి, రాణవేణి శంకర్, మల్లయ్య, రాజు, శంకర్ పాల్గొన్నారు.

## లలితా మాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

రాయికల్, ఫిబ్రవరి 25: రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ లలితాంబికా ఆలయంలో లలిత మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం ప్రారంభమ య్యా యి. ఈ సందర్భంగా గోమాత పూజ నిర్వహించి, పట్ట ణంలో లలితా మాత చిత్రపటాన్ని మంగళవాయిద్యాల న డుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం లో పుణ్యహవచనం, గణపతి పూజలు చేశారు. ఆలయ క మిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశాన్ని పాలించే సత్తా నరేంద్ర మోదీకే ఉంది

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనాల్ సూర్యనారాయణ గుప్తా**

ధర్మపురి, ఫిబ్రవరి 25: దేశాన్ని పరిపాలించే సత్తా ప్రధాని నరేంద్ర మోదీకే ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని నంది చౌక్ వద్ద నిర్వహించిన సభలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో 140 కోట్ల ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించి ప్రాణా లకు అండగా నిలిచినట్లు ఆయన గుర్తు చేశారు. అయోధ్యలో 500 ఏళ్ల తరు వా త మళ్లీ బాలరాముడి ఆలయాన్ని నిర్మించి ఆదేవుడి దర్శనం ఇచ్చిన మోదీ అభి నందనీయుడని కొనియాడారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో, 10 నుంచి 12 ఎంపీ సీట్లు గెలవాలని, అందులో పెద్దపల్లి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగాల కుమార్, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, బీజేపీ ధర్మపురి ప్రభారీ కోమల ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, కో కన్వీనర్ బం డారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవన్, పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీజేపీ నాయకులు నలుమాసు వైకుంఠం, గడిపల్లి రాజమల్లయ్య, రవికుమార్ గొడవకు దిగారు.



ధర్మపురిలో నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

### నేడు జగిత్యాలలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్**

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26వ తేదీన బీజేపీ విజయ సం కల్ప యాత్ర జగిత్యాల నియోజకవర్గంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్ తెలిపారు. ఆదివా రం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని కల్లెడ గ్రామం లో ప్రారంభమై బస్సు యాత్ర జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. తదుపరి కొత్త బస్టాండ్ మీదుగా చల్ గల్ గ్రామం నుంచి రాయికల్ పట్టణంలో స్థానిక అంగడి బజార్‌లో రోడ్ షో జరు గుతుందని వివరించారు. రాయికల్ నుంచి కోరుట్ల నియోజక వర్గం వైపు యాత్ర సాగుతుందన్నారు. విజయ సంకల్ప యాత్రలో ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మధ్యప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జి మరళీధర్ రా వు, ఆర్మూర్, కాగాజ్‌నగర్ ఎమ్మెల్యేలు పైడి రాకేశ్ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు తదితర పాల్గొననున్నట్లు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలం దరూ పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి అన్నారు. ఆదివారం పట్టణంలో బీఎస్పీ ముఖ్య కా ర్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ బీఎస్పీ జోన్-1 పరిధిలోని ఆదిలాబాద్, నిజామా బా ద్, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లింబాద్రిని కా ర్యకర్తలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెం ట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ మండల, బూత్ కమి టీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాలను కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ఎండగట్టాలని తెలిపారు. పెట్రోలు, డిజీలు, సిలెండర్ ధరల పెరుగుదల, నిరుద్యోగులకు రెం డు కోట్ల ఉద్యోగాల హామీ తదితర మోసాలపై నిలదీయాలన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి శంకర్, జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమా ర్, నాయకులు రఫీక్, బీమన్న, శ్రీధర్, శ్రీనివాస్, బాలరాజు, గంగాధర్, ప్రవీణ్, శంకర్, శేఖర్, వేణు, బన్నీ రమేశ్ పాల్గొన్నారు.

## టీటీడీపీ రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షుడిగా కాశీనాథం

జగిత్యాల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): టీటీడీపీ రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షుడిగా జగిత్యాలకు చెందిన అక్క నపల్లి కాశీనాథంను నియమిస్తూ ఆదివారం పార్టీ రాష్ట్ర శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. టీడీ పీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆ మోదంతో రాష్ట్ర టీడీపీ వాణిజ్య సెల్ కార్యవర్గాన్ని ప్రకటిం చినట్లు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని జగిత్యాల నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకులు అక్కనపల్లి కాశీనాథంకు కార్యవర్గం లో చోటు కల్పించారు. కాశీనాథం నియామకం పట్ల జగి త్యాలలో పలువురు సంబరాలు నిర్వహించారు. పార్టీ జా తీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో పాటు నాయ కులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# నరసింహుడి సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి, ఫిబ్రవరి 25 : ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ప్ర భుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు వేద మంత్రోచ్చరణాల మధ్య మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆ యన స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామిశేషవస్త్రం ప్రసాదం అందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో వేదపండితులు రమేష్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, రమణాచారి పాల్గొన్నారు.

### వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అడ్లూరి

వెల్గటూర్ : స్తంభంపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వా రిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, ధర్మపురి నియోజకవర్గ ప్రజల దీవెనలతో పెద్ద రోడ్డు ప్రమాదం నుండి క్షేమంగా బయట పడ్డాడనని అన్నారు. స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పాకాల నరేష్, నాయకులు మురళి, కాశ శ్రీధర్, దుబ్బ స్వామి, శ్రీకాంత్ రావు, సంగనబట్ల దినేష్, ఉదయ్, నరేష్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



శ్రీ వేంకటేశ్వర స్వామి శావను మోస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన హుండీలు

పాలకుర్తి, ఫిబ్రవరి 25: పాలకుర్తి మండలం పరిధిలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో జరిగిన సమ్మక్క-సారలమ్మల జాతరకు సంబంధించిన నాలుగు హుండీలను కొన్ని కారణాల వల్ల ఆదివారం లెక్కింపు చేయలేక పోయా మని జాతర గద్దెల వద్ద హుండీలకు రక్షణ లేకపోవడంతో ఉన్నతాధి కారుల సూచన మేరకు హుండీలను బసంత్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో భద్రపరి చామని దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆర్ సుజాత, ఈవో కె కాంతా రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కె రత్నాకర్‌లు తెలిపారు. హుండీల లెక్కింపు విషయంలో ఈసాల తక్కళ్లపల్లి, రామరావు పల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన కమిటీ సభ్యులకు సయోధ్య కుదరకపోవడంతో లెక్కింపును వాయిదా వేసిన దేవాదాయ శాఖ అధికారులు ఇక్కడ భద్రపరి చారని బసంత్‌నగర్ ఎస్సై ఆర్ స్వామి తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల జాతర


బోనాలతో గౌడ సంఘ సభ్యులు, మహిళలు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 25 :కోరుట్ల మండలంలోని నాగుల పేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాయలంలో పోతరాజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట మహిళలు, సంఘ సభ్యులు గ్రామంలో బోనాల శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా పోతరా జులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహి ళలు రేణుక ఎల్లమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకొని వన భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నేతలు పాల్గొన్నారు.

# పూర్తయ్యేదెన్నడు?

- నారాయణపూర్ రిజర్వాయర్‌ను పట్టించుకోని ప్రభుత్వాలు
- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని కాలువల పనులు

గంగాధర, ఫిబ్రవరి 25: మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ కాలువల పనులు ఏళ్లు గడిచినా పూర్తి కాలేదు. ఈ రిజర్వాయర్ పనులు 19 ఏళ్ల క్రితం ప్రారంభించారు. పనులు పూర్తి చేస్తే ఎడమ, కుడి కాలవల ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. ఉప కాలువలతో గొలుసుకట్టు చెరువులు నింపవచ్చు. పదేళ్ల క్రితం ఎడమ కాలువ పనులు 90 శాతం పూర్తయ్యాయి. గత ప్రభుత్వం 10 శాతం పనులను పెండింగ్‌లో పెట్టింది. ఎడమ కాలువ లింకు డి1 కాలువకు సిమెంటు చేయలేదు. రెండేళ్ల క్రితం కుడికాలువ పనులను ప్రారంభించగా నత్తనడకన సాగుతున్నాయి. కరీంనగర్, జగిత్యాల ప్రధాన రహదారిపై కాలువ పెండింగ్‌లో ఉంది. వేములవాడ దారిలో వంతెన పూర్తయినా చిన్నచిన్న పనులు చేయాల్సి ఉంది. ప్రధాన రహదారి నుంచి వేములవాడ వరకు పలువురి ఇళ్లు కాలువలో పోతున్నాయి. వాటికి పరిహారం అందించి పనులు చేయడంలో జాప్యం జరుగుతోంది. కుడికాలువకు 20 ఏళ్ల క్రితం భూమిచ్చిన రైతులు సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారు. కుడికాలువ పూర్తయితే గంగాధర, రామడుగు, బోయినపల్లి మండలాలకు సాగునీటితో పాటు తాగునీటి ఇబ్బందులు తొలుగుతాయి. కొత్త ప్రభుత్వం నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని కోరుతున్నారు.

### ● మరమ్మతులు కరువు

ఎడమ కాలువ ద్వారా కొంతప్రాంతానికి సాగునీరు అందిస్తున్నారు. డి1 కాలువ సిమెంటు పనులు నాణ్యత లోపంతో పగుళ్లుబారియి. పగుళ్లు ఉన్న ప్రాంత్రంలో నీరు వృథాగా పోతోంది. 20 కిలోమీటర్ల మేర ఉన్న కాలువ గోడలకు పిచ్చిమొక్కలు, తుమ్మ చెట్లు పెరిగి సిమెంటు రాలిపోతోంది. నీటిపారుదల శాఖ అధికారులు ఈ కాలువను పట్టించుకున్న పాపాన లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రిజర్వాయర్, కాలువ పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరిందించాలని రైతులు కోరుతున్నారు.


కాలువలో కొట్టుకొచ్చిన చెత్త


లక్ష్మీదేవిపల్లి కాలువపై దారికి పైపులు వేసిన రైతులు


పగిలిన డి1 కాలువ గోడ

## పోగొట్టుకున్న బంగారం మహిళకు అప్పగింత

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 25: పోగొట్టుకున్న బంగారం తిరిగి సదరు మహిళకు అప్పగించి ఓ మహిళ ఉదారత చాటుకుంది. కాగజ్‌నగర్‌కు చెందిన కొమరోజు కమల ఈనెల 23న తుర్కల మద్దికుంట సమ్మక్క సారలమ్మ జాత రకు వచ్చింది, జాతర తన రెండు తులాల బంగారం, 3వేల రూపాయలు నగదు పోగొట్టుకుంది. మద్దికుంట గ్రామానికి చెందిన చల్లోజు కవితకు దొరికింది, కవిత పోలీసులను ఆశ్రయించడంతో ఆమె ఆ చూకీ తెలుసుకుని ఆదివారం సీఐ కృష్ణ, ఎస్సై లక్ష్మన్ రావు ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు బంగారం అప్పగించిన కవితను అభినందించారు.

## గుర్తు తెలియని వ్యక్తిని పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 25: ప్రస్తుతం పిల్లలు ఎత్తుకెళ్లే గ్యాంగ్ తిరుగుతుందని సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుండటంతో గ్రామంలో ఎవరు కొత్తగా కనపడిన వారిపై గ్రామస్థులు అనుమానంతో దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం ఇస్తున్నారు. పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట గ్రామంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి సంచరిస్తుండటంతో పిల్లలు ఎత్తుకెళ్లే వారే అనుకొని గ్రామస్థులు అతన్ని మందలించారు. సమాధానం ఏం చెప్పకపోవడంతో పెద్దపల్లి పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్థులు తెలిపారు.

## బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



మధునమ్మ (ఫైల్)

ఇల్లందకుంట, ఫిబ్రవరి 25: మండలంలోని లక్ష్మాజిపల్లెకు చెందిన కోడూరి మధునమ్మ (70) అనే వృద్ధురాలు బావిలో దూకి మృతి చెందింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధునమ్మకు కొద్ది రోజులుగా కడుపు నొప్పి ఉండగా, ఎన్ని మందులు వాడినప్పటికి నోప్పి తగ్గలేదు. శనివారం రాత్రి ఇంటి సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మధునమ్మ కుమారుడు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

## కుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులకు గాయాలు

రామగిరి, ఫిబ్రవరి 25: మండలంలోని కల్వచర్లలో ఆదివారం కుక్కల దాడుల్లో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణానగర్‌లో యేసు(3), పాతబస్తీలోని కాటమోక్షిత్‌గౌడ్(4), కొట్టే వాడలోని కొలిపాక శాన్విక(4) పై కుక్కలు దాడి చేయాయి. ఈ దాడిలో చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన చిన్నారులను తల్లిదండ్రులు కరీంనగర్, గోదావరిఖని ఆస్పత్రులకు తరలించారు.

## యువకుడి ఆత్మహత్య

మల్యాల, ఫిబ్రవరి 25: దిగువ కొండగట్టులో ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై అబ్దుల్ రహీం తెలిపిన వివరాల ప్రకారం.. కథలాపూర్ మండలం బొమ్మెనకు చెందిన భారతల రాము(35) అనే యువకుడు కొన్నాళ్లుగా అప్పుల బాధ, ఉద్యోగం కోసం ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో గత నెల 23న ఇంట్లో నుంచి బయటకు వచ్చిన రాము ఇంటికి తిరిగి వెళ్లలేదు. ఈ క్రమంలో కొండగట్టు వద్ద చెట్టుకు వేలాడుతున్న ఓ మృతదేహాన్ని ఆదివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆ మృతదేహాన్ని రాముదిగా గుర్తించారు. మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాము కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

**● నాగంపేటలో వృద్ధుడు..**

గంభీరావుపేట, ఫిబ్రవరి 25: మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన అంకం బాలయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్య కారణాలతో ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. బాలయ్య కొంత కాలంగా అనారోగ్యం, వృద్ధాప్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం ఇంట్లోని వారందరూ ఓ శుభకార్యం నిమిత్తం వెళ్లారు. ఎవరూ లేని సమయంలో ఇంటి ఎదుట ఉన్న చెట్టుకు ఉరేసుకున్నాడు. బాలయ్య కుమారుడు బాలరాజు ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు.

## రూ. 30 వేలు, కారు చోరీ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 25: సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట పరిధిలోని శ్రీనివాస ట్రేడర్స్‌లో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దొంగలు ముందుగా సీసీ కెమెరాల కనెక్షన్ తొలగించి లోనికి వెళ్లారు. కౌంటర్‌లో ఉన్న 30 వేల నగదు దొంగిలించి చిరిగిన నోట్లను వదిలేశారు. ఆ తర్వాత కౌంటర్‌లో ఉన్న తాళం చెవిని తీసుకొని షెడ్డులో పార్క్‌చేసి ఉన్న కారును ఎత్తుకెళ్లారు. వీటితోపాటు సీసీకెమెరాల దృశ్యాలను రికార్డుచేసే డీవీఆర్‌ను తీసుకెళ్లారు. దుకాణం తెరిచేందుకు నిర్వాహకులు సంజీవరావు, శంకర్ ఉదయం వచ్చే సరికి కారు కనిపించలేదు. దుకాణం తాళం పగులగొట్టి లోపల వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. కౌంటర్ లోపల చూస్తే నగదు చోరీ అయ్యిందని గుర్తించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన యువకుడిపై కేసు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 25: సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తూ పోస్టింగ్‌లు పెట్టిన నందెల్లి మహిపాల్ అనుచరుడు తాండ్ర సతీష్‌పై కేసు నమోదు చేశామని కరీంనగర్ రెండో టౌన్ సీఐ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక భూమి వివాదానికి సంబంధించిన కేసులో బీఆర్ఎస్ నాయకుడు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహిపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మహిపాల్ అరెస్టు అనంతరం అతని అనుచరుడు కొత్తపల్లి మండలం బద్దిపల్లికి చెందిన తాండ్ర సతీష్ (29) నందెల్లి మహిపాల్ అన్న యువసేన అనే వాట్సప్ గ్రూపులో రెచ్చగొట్టే వాఖ్యలు పోస్టు చేసి వైరల్ చేశాడు. ఇతరులను రెచ్చగొట్టే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినందుకు తాండ్ర సతీష్‌పై ఐపీసీ సెక్షన్ 153, 505(2), 506 కింద కేసు నమోదు చేశామని సీఐ వెంకటేష్ తెలిపారు. అనుచిత వాఖ్యలు, రెచ్చగొట్టే వాఖ్యలతో పోస్టింగ్‌లు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



ట్రాక్టర్ యాజమానులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ వరంగంటి రవికుమార్

జమ్మికుంట, ఫిబ్రవరి 25: ఇసుక అక్రమగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ యాజమానులకు పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్నారని యాజమాని శ్రీనివాస్, డ్రైవర్ రవి పోలీస్ సిబ్బందిని చేతులతో నెట్టివేశారన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన శ్రీనివాస్, రవిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరో సారి ఇలాంటి సంఘటనలు పుణరావృతం అయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్న వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తెప్పించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాధకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా భీమేశ్వర కల్యాణం



ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

రాయికల్, ఫిబ్రవరి 25: పట్టణంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో భీమేశ్వరస్వామి కల్యాణాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహించారు. రాత్రి సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం భక్తులు భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో భీమన్న సేవా సమితి సభ్యులు నీలి రాములు, ఒజ్జల నరేందర్, సుతారి తిరుపతి, నీలి తిరుపతి, పడాల గోపి, ఒజ్జల రాజరెడ్డి, నీలి చిన్న రాములు, నీలి నరేష్, జగడం మల్లేష్, నీలి రమేష్, మున్నూరుకాపు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కులను కాలరాసిన కేసీఆర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ వీరయ్య

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 25: వికలాంగుల హక్కులను కేసీఆర్ ప్రభుత్వం కాలరాసిందని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెటనే మొదటి ఉద్యోగం వికలాంగురాలు రజినీకి ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంతకం చేసి వారిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటారన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున నిర్వహించిన కార్యక్రమానికి అప్పటి సీఎం కేసీఆర్ హాజరు కాలేదని అన్నారు. వికలాంగులను ఉద్దేశించి మరుగుజ్జులు అని సంబోధించి వారి మనోభావాలను కించపరిచారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో జిల్లాకో వికలాంగుల స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖను కేసీఆర్ మహిళ శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. వికలాంగుల వాహనాలకు ఇచ్చే రాయితీని, అంత్యోదయ కార్డులను ఎత్తివేశారన్నారు. కార్పొరేషన్ చైర్మన్‌ల పదవుల భర్తీలో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో వికలాంగుల అభివృద్ధిపై మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. వికలాంగులకు పెన్షన్లు మూడువేల నుంచి ఆరు వేల రూపాయలకు పెంచామన్నారు. కాంగ్రెస్ హయాంలో వికలాంగులకు టెలిఫోన్ బూత్‌లు కేటాయించామని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దివ్యాంగులు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లా నుంచి హాజరైన 250 మంది వికలాంగుల విభాగం ప్రతినిధుల సమక్షంలో ఆరు తీర్మానాలు ప్రవేశ పెట్టి ఆమోదించారు. కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు రహమత్ హుస్సేన్, రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ డీసీసీ సమన్వయకర్తలు మొగిలి లక్ష్మయ్య, నందగిరి జగదీశ్వరచారి, గ్రేటర్ హైదరాబాద్ వికలాంగుల విభాగం చైర్మన్ దేశ గాని సతీష్, అబ్దుల్లా అజీజ్, కంది నాగరాజు, సంపత్ , ఏన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీవో 317పై మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు హర్షణీయం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 25: జీవో 317 సమస్యలపై రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడం హర్షణీయమని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. సిరిసిల్లలో ఆదివారం వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ జీవో 317 ద్వారా ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫార్సు చేయడం కోసం జీవో 292 ద్వారా రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధ్యక్షతన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపు కోసం గత ప్రభుత్వం 2021 డిసెంబరు 6న ఏకపక్షంగా జీవో 317ను విడుదల చేసిందని విమర్శించారు. ఈ జీవో ద్వారా పలువురు ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్రంగా నష్ట పోయారన్నారు. కేడర్‌లో జూనియర్ అయినందుకే సొంత జిల్లాలను వదిలి పక్క జిల్లాలకు వెళ్లారని, భార్యభర్తలను కూడా వేరు చేయడం జరిగిందని అన్నారు. నిబంధనల ప్రకారం భార్యభర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాలో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారన్నారు. స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులుకు, ఉద్యోగాల కోసం విడిపోయిన భార్యభర్తలకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేశామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డికి సమస్యను వివరించగా అధికారంలోకి వస్తే జీవో 317పై పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశాల్లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా కార్యదర్శి అంబటి రమేష్, లత, పరకాల రవీందర్, వంగ మల్లేశం, శివకుమార్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రాంనాథ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పూరెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పురం వాసుదేవరావు, మల్లారపు పురుషోత్తం, సత్తు రవీందర్, విక్కుర్తి అంజయ్య, దెబ్బడ హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పార్వేట్ ఉత్సవం



పార్వేట్ ఉత్సవంలో భాగంగా చిరుతపులిని వేటాడుతున్న అర్చకులు

బీర్‌పూర్, ఫిబ్రవరి 25: బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా పార్వేట్ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి వారు అటవీ ప్రాంతానికి పర్యటనకు వెళ్లగా, అక్కడ లక్ష్మీదేవికి చిరుత కనిపించడంతో దానిని వేటాడాలని స్వామివారిని కోరుతుంది. ఈ సన్నివేశాన్ని అర్చకులు మంత్రోచ్చరణల మధ్య చిరుతను వేటాడే సన్నివేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, జడ్పీటీసీ పాత పద్మ రమేష్, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావ్, ఉత్సవ కమిటీ సభ్యులు ఎనగంటి సామ్రాట్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, అర్చకులు పెద్ద సంతోష్, మధు, చిన్న సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మతల్లి పండగ



అమ్మవారికి బోనాలు తీసుకెళుతున్న భక్తులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూంల సముదాయంలో ఆదివారం మైసమ్మతల్లి పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మైసమ్మతల్లికి పట్నాలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కాలనీ వాసులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రథోత్సవాలు



స్తంభంపల్లిలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం



బుగ్గారంలో రథోత్సవంలో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్, ఫిబ్రవరి 26: మండలంలోని స్తంభంపల్లిలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతీ సంవత్సరం మాఘమాసంలో వచ్చే పౌర్ణమి మరుసటి రోజు రథోత్సవం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంపై నిలిపి ఉత్సవం నిర్వహించారు. భక్తులు స్వామి వారికి కోర మీసాలు, పట్టె నామాలు సమర్పించుకున్నారు.

● బుగ్గారం: మండల కేంద్రంలో శ్రీ ముత్యాల-నల్ల పోచమ్మ రథోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా మాఘ మాసంలో వచ్చే పౌర్ణమి మరుసటి రోజు రథోత్సవాన్ని నిర్వహించారు. ఒగ్గు కళాకారులు, డప్పు చప్పుళ్ల మధ్య భక్తులు నాట్యాలు చేస్తూ పోచమ్మ ఆలయం చుట్టూ ఐదు సార్లు రథాన్ని తిప్పారు. వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని పూజలు చేశారు. ఎస్సై శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాదినేని రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్ పాల్గొన్నారు.

● కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో ఆదివారం వేంకటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జాము నుంచే భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. మొక్కులు చెల్లించుకున్న భక్తులు వైభవంగా సాగిన రథోత్సవాన్ని వీక్షించారు. పండితులు రథారదన, రథహోమం, రథ బలిహారణం అనంతరం గ్రామంలో రథాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడీల గంగప్రసాద్, కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



తాండ్ర్యాలలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం

## నల్లగొండలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 25: మండలంలోని నల్లగొండ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రథోత్సవంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాలు ముగిసినప్పటికీ ఆదివారం సెలవు రోజు కావడంతో ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి వారిని వివిధ ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 25: పట్టణంలో శాంతినగర్‌లో అద్దెకు ఉంటున్న ఇంటికే కన్నం వేసిన వరంగల్ జిల్లా అబ్బనికుంటకు చెందిన అనుముల రాజేంద్రప్రసాద్(35)ను ఆదివారం పెద్దబజార్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ రఘుపతి తెలిపారు. ఈ నెల 13న సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన అడ్డగట్ల అరవింద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగుల గొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. బీరువాలోని బంగారు గొలుసు, కమ్మలు, రెండు రింగులు, 15 తులాల వెండి, 40 వేల నగదు ఎత్తుకెళ్లా డు. రాజేంద్రప్రసాద్ ఫిర్యాదుతో విచారణ చేపట్టామని, రాజేంద్రప్రసాద్ వద్ద బంగారు, వెండి ఆభరణాలు స్వాధీ నం చేసుకొని కోర్టులో హాజరుపరిచామని సీఐ తెలిపారు.

## కొడుకు పెళ్లి కావడం లేదని మహిళ ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 25: కొడుకు పెళ్లికావడం లేదని సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన చిప్ప శారద (48) ఆదివారం సాయంత్రం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. టౌన్ సీఐ రఘుపతి వివరాల ప్రకారం.. నెహ్రూనగర్‌కు చెందిన శారద కొడుకుకు వివాహం కావడం లేదని నిత్యం బాధపడేది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫైపునకు చీరతో ఉరేసుకుంది. కొడుకు పెళ్లి కావడంలేదనే మనస్తాపంతో తన భార్య ఆత్మహత్య చేసుకుందని భర్త దేవదాసు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మంత్రాలు చేస్తోందని మహిళపై దాడి

బీర్‌పూర్, ఫిబ్రవరి 25: తన కూతురుకు మంత్రాలు చేశారనే నెపంతో మహిళ ఇంటిపై దాడి చేసిన ఘటనలో ఒకరిపై ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు. బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన సంకటాల జలపతి అనే వ్యక్తి తన కూతురుకు మంత్రాలు చేశాడనే అనుమానంతో అదే గ్రామానికి చెందిన పోరెడి అమృత ఇంటిపై ఆదివారం దాడి చేసి దుర్భాషలాడాడు. అమృత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## తండ్రిపై దాడి చేసిన కుమారుడిపై కేసు

బీర్‌పూర్, ఫిబ్రవరి 25: తండ్రిపై దాడి చేసిన కుమారుడిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు. బీర్‌పూర్ మండలంలోని నర్సింహుల పల్లికి ఆడెపు చంద్రయ్యపై అతడి చిన్న కుమారుడు ఆడెపు సత్తయ్య కర్రతో దాడి చేశాడు. దీంతో చంద్రయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చొప్పదండి, ఫిబ్రవరి 25: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ముదిగంటి రఘుపతి (39) అనే వ్యక్తి కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఎస్ఐ ఉపేంద్రాచారి కథనం మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనకు చెందిన ముదిగంటి రఘుపతి (39) కుటుంబంతో కలిసి చొప్పదండిలోని పడకంటి కృష్ణ ఇంటిలో అద్దెకు ఉంటున్నాడు. ఇంటి యజమాని కృష్ణ వద్ద రఘుపతి కొంత డబ్బు అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు చెల్లించమని కృష్ణ వేధించాడని ఈనెల 19న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. రఘుపతి భార్య మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గంభీర్‌పూర్‌లో ఎరువుల దుకాణం సీజ్

కథలాపూర్, ఫిబ్రవరి 25 : మండలంలోని గంభీర్‌పూర్‌లో మహేంద్ర ఎరువుల, పురుగు మందుల దుకాణాన్ని ఆదివారం సీజ్ చేసినట్లు ఏవో యోగిత తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గంభీర్‌పూర్ వెళ్లి దుకాణాన్ని పరిశీలించగా లైసెన్స్ గడువు మీరినప్పటికీ ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. రైతులకు బిల్లులు ఇవ్వకపోవడం రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించలేదని తేలిందన్నారు. ఈ క్రమంలో లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఏడీఏకు సిఫార్సు చేశామన్నారు. రైతులు డీలర్ వద్ద తీసుకునే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు పొందాలని సూచించారు.

## వృద్ధులకు మెరుగైన వసతులు కల్పించాలి

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 23: వృద్ధులకు మెరుగైన వసతులు కల్పించాలని పర్సన్స్ విత్ డిసేబులిటీస్, సీనియర్ సిటిజన్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ట్రాన్స్ జెండర్స్ శాఖ కమిషనర్ బీ శైలజ అన్నారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని వయో వృద్ధుల ఆశ్రమాన్ని ఆమె ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని గదులను పరిశీలించి ఆవరణలో పెంచుతున్న కిచెన్ గార్డెన్‌ను చూసి అభినందించారు. వృద్ధులకు అందుతున్న వసతులు తదితర అంశాలపై ఆరా తీశారు. వృద్ధులకు నిత్యం గుడ్లు, అరటి పండ్లు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. వారికి ఆస్తీ, కుటుంబ సంబంధిత వివాదాలు ఉంటే సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్ కాలువల పనులను పూర్తి చేయాలి

**● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 25: మల్కపేట రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. వేములవాడలో అధికారులతో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిడ్ మానేరు నుంచి అప్పర్ మానేరు వరకు నీరందించే ప్యాకేజీ-9కి సంబంధించి పనుల పురోగతిపై తెలుసుకున్నారు. సింగసముద్రం చెరువు నుంచి అప్పర్ మానేరు ప్రాజెక్టు వరకు బ్యాలెన్స్ పనులు, మల్కపేట రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలు పూర్తయ్యేందుకు కావాల్సిన నిధుల విడుదలపై ముఖ్యమంత్రితో చర్చించడానికి అవసరమైన నివేదికలను పరిశీలించారు. బ్యాలెన్స్ పనులను పూర్తి చేస్తే తక్షణమే 20 వేల నుంచి 30 వేల ఎకరాల వరకు ఆయకట్టుకు సాగు నీరు అందించవచ్చన్నారు. నిమ్మపల్లి నుంచి వేములవాడ వరకు మూలవాగుపై నిర్మించిన చెక్ డ్యాములు వరదల కారణంతో దెబ్బతిని పొలాలు కోతకు గురయ్యాయని, భవిష్యత్‌లో మరోసారి రైతుకు నష్టం జరగకుండా మరమ్మతులు చేయాలని సూచించారు. దెబ్బతిన్న పొలాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు కావాల్సిన అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మల్లారం ఆనకట్ట నుంచి గుడి చెరువుకు వచ్చే కట్టు కాలువతో బుడగజంగాల కాలనీ ముంపునకు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కాలువలో పూడికతీయడంతోపాటు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద మూలవాగులో కలిసే విధంగా బుడగ జంగాల కాలనీ వద్ద నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో మురికి కాలువలు గుడి చెరువులో కలవకుండా మూల వాగు వరకు కాలువలు నిర్మించేందుకు మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించాలని, అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బాల్కొండ డివిజన్ పరిధిలో ఉన్న రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ తూమును, రెండు కిలోమీటర్ల కాలువను ఈ జిల్లా పరిధిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అప్పగించాలన్నారు. నీటి నిర్వహణ సులభంగా మారి ఎగువన ఉన్న బాల్కొండ నియోజకవర్గంలోని కోనాపూర్ గ్రామ ఆయకట్టుకి నీటిని అందించే బాధ్యతతోపాటు, వేములవాడ నియోజకవర్గంలోని భూషణ్‌రావుపేట్, ఊటపల్లి, చింతకుంట, కథలాపూర్ రైతులకు సాగునీరు అందించడం కోసం ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాయాలని సూచించారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల్లో కోతకు గురైన చెరువుల మరమ్మతుకు సంబంధించి వివిధ స్థాయిలో అంచనాలను త్వరగా ఆమోదించాలని, వచ్చే వర్షాకాలంలోపు చెరువుల మరమ్మతు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శివకుమార్, ఈఈలు శ్రీనివాసరెడ్డి, అమరేందర్ రెడ్డి, డీఈలు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్, రవికుమార్, సత్యనారాయణ, వినోద్ కుమార్, క్రాంతికుమార్, సురేశ్, కిషోర్, ఏఈలు నవీన్ కుమార్, శ్రీనివాస్, సాగర్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

# రూరల్ ఎంపీపీ పదవి ఎవరిని వరించేనో..?

●రేసులో వినిపిస్తున్న ముగ్గురి పేర్లు
●ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసిన అధికారులు
●ఈ నెల 28న ఎన్నికకు ఏర్పాట్లు

జగిత్యాలరూరల్, పిబ్రవరి 25 : జగిత్యాల రూరల్ ఎంపీపీ పదవి అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రూరల్ ఎంపీపీ పదవి ఆశిస్తున్న ఆశావాహులు వారి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎంపీటీసీలను ప్రసన్నం చేయడానికి రహస్య సమావేశాలు నిర్వహించి మద్దతు కూడగట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ ఎంపీటీసీలు ఉండడంతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆశీస్సులు పొందేందుకు బీఆర్ఎస్ ఎంపీటీసీలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

●రూరల్ లో 16 మంది ఎంపీటీసీలు...

జగిత్యాల రూరల్ మండల పరిషత్ లో 16 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఎంపీపీ మృతిచెందడంతో ఒకటి చల్గల్ ఎంపీటీసీ ఖాళీ ఏర్పడింది. జగిత్యాల రూరల్ ఎంపీపీ స్థానానికి ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికే షన్ జారీ కావడంతో ఈ దిశగా అధికారులు ఈ నెల 28న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల నియమావళి ఆదేశాల ప్రకారం ఎన్నిక నిర్వహణకు అన్ని సిద్ధం చేశారు. ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేశారు. అడిషనల్ పీడీ మదన్‌మోహన్‌ను ఎన్నికల అధికారిగా నియమించారు.




జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయం

●ముగ్గురి మధ్య తీవ్రపోటీ..

జగిత్యాల రూరల్ ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ జారీ కావడంతో బీసీ జనరల్ స్థానంలో గెలిచిన ఎంపీటీసీలు పదవి దక్కించుకునేందుకు చక్రం తిప్పుతున్నారు.

రూరల్ మండలంలో మొత్తం 16 మంది ఎంపీటీసీ సభ్యు లు ఉండగా బీఆర్ఎస్ 11, కాంగ్రెస్ 4, బీజేపీ నుంచి ఒకరు ఉన్నారు. కాగా కల్లెడ ఎంపీటీసీ సభ్యుడు పరశు రాంగౌడ్ బీఆర్ఎస్ పార్టీని వీడి అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం ఎంపీపీ కోసం బీఆర్ఎస్ పార్టీ నుంచి పొరండ్ల ఎంపీటీసీ ఆరెపొజన్య, నర్సింగాపూర్ ఎం పీటీసీ మహేష్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరిపైన ఉంటాయో వారు ఎంపీపీ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

కాంగ్రెస్ నుంచి కల్లెడ ఎంపీటీసీని బరిలో దింపేందుకు ప్రయత్నాలు..

కాంగ్రెస్ పార్టీనుండి కల్లెడ ఎంపీటీసీ షట్కారి పరశురాం గౌడ్‌ను ఎంపీపీగా బరిలో దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి పరశురాంగౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుండి ఇద్దరు ఎంపీటీసీలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఈనేపథ్యంలో ఒక వేళ కాంగ్రెస్ గట్టి పోటీనిచ్చి క్యాంపు రాజకీయాలకు తెరలేపితే రూరల్ ఎంపీపీ ఎన్నిక బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉందని, ఎన్నిక రసవత్తరంగా మారనుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 'బీసీల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం'



నియామక పత్రాన్ని అందజేస్తున్న వెంకటేశ్వర్లు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 25 : బీసీల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ నల్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజక వర్గం ప్రధాన కార్యదర్శిగా పోతు సత్యనారాయణను నియమించిన పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్‌ల ఆదేశాల మేరకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అత్యధికంగా బీసీ కులాలు ఎక్కువ ఉన్నాయని, అయినా రాజకీయాల్లో రాణించకపోవడం బీసీల్లో ఐక్యత లేకపోవడమేని అన్నారు. ప్రతి గ్రామాల్లో బీసీలు సమిష్టిగా ఉంటే సమస్యలు సునాయాసంగా పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న బీసీలను పట్టించుకున్న రాజకీయ పార్టీలు లేవని, ఎన్నికల సమయంలో బీసీలను ఓటు కోసం వాడుకోవడం తప్ప ఎలాంటి ప్రాధన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల్లో బీసీలకు మద్దతు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల శంకర్, తుమ్మనపల్లి రాజు, అంగిరి శేఖర్, నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాల ఏర్పాటు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 25 : కోరుట్ల పట్టణంతో పాటు మండలంలో వచ్చే నెల మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించు పది పరీక్షలకు పరీక్ష కేంద్రాలను జిల్లా అధికారులు ప్రకటించినట్లు మండల విద్యాధికారి నరేశం ఆదివారం తెలిపారు. తొమ్మిది పరీక్ష కేంద్రాలతో పాటు చీప్ సూపరింటెండెంట్లు, డిపార్మెంటల్ అధికారులు, అడిషనల్ డిపార్మెంటల్ అధికారులు వాహన ఇన్‌చార్జిలు కస్టోడియన్లను నియమించినట్లు ఎంఈవో తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, గౌతమ్ మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ బాలిక పాఠశాల, గౌతమ్ ఐస్కూల్, ప్రభుత్వ పాఠశాల కోరుట్ల, కేరళ ఐస్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల అయిలాపూర్, జిల్లా పరిషత్ మాదాపూర్, ఎస్ఎఫ్ఎస్ ఐస్కూల్ కోరుట్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాట చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో 1477 మంది విద్యార్థులు హజరు అవుతారని ఆయన తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షు నిర్వహించనున్నట్లు ఎంఈవో తెలిపారు.

## అసత్య ప్రచరాలు చేస్తే సహించేది లేదు

బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 25 : బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులపై అసత్య ప్రచరాలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రానావేణి సత్యనారాయణపై మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు, అయనపై చేసిన ఆరోపణాలను రుజువు చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కోఆప్షన్ సభ్యుడిగా పదవి అనుభవించి పదవి కాలం ముగుస్తుందని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు మొరపు గంగాధర్, లంక గంగాధర్, అంగడి పురుషోత్తం, నాయకులు పూజాగిరి శ్రీనివాస్, ద్యావనపెల్లి రాజారాం, ఓజ్జెల శ్రీనివాస్, కొమిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మొగిలిపేట రహదారి మరమ్మతులకు మోక్షం



మొగిలిపేటలో రహదారికి జేసీబీతో మరమ్మతులు చేపట్టతున్న నాయకులు

మల్లాపూర్, ఫిబ్రవరి, 25 : మండలంలోని మొగిలిపేట గ్రామ రహదారి మరమ్మతు పనులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఆదివారం గ్రామ రహ దారి మరమ్మతు పనులను నాయకులు ప్రారంభించారు. జగిత్యాల జిల్లా నుంచి నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు ప్రధానంగా మొగిలిపేట రహదారి ప్రధానమైనది. వర్షకాలంలో రహదారి దెబ్బతిన్నడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ఇటీవల గ్రామ పర్యటనకు వచ్చిన సుజిత్‌రావుకు గ్రామస్థులు సమస్యను గుర్తుచేశారు. దీంతో వెంటనే ఉన్నతాధికారులకు గ్రామంలోని రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించడంతో అధికారులు మరమ్మతు పనులు ప్రారంభించారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి జాతర

కథలాపూర్, ఫిబ్రవరి 25 : మండలంలోని భూషణరావుపేటలో ఆదివారం మల్లికా ర్జునస్వామి జాతర ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారి దర్శనం కోసం భక్తజనం బారులు తీరారు. చుట్టుపక్కన గ్రామాలైన ఊట్ పల్లి, పెగ్గెర్ల, చింతకుంట, కథలాపూర్ గ్రామాల నుంచి వందలాది భక్తులు తరలివచ్చారు. జిల్లా పరిషత్ నిధులతో పూర్తి చేసిన బోరును జడ్‌పీటీసీ నాగం భూమయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ విజేత ఊట్‌పల్లి

కథలాపూర్, ఫిబ్రవరి 25 : మండలంలోని భూషణరావుపేటలో చిలువేరి సాయాబు స్మారకార్థం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నీలో ఊట్‌పల్లి 1 జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో సుమారు 15 జట్లు పాల్గొనగా మండల రైతు సంక్షేమ సంఘ నాయకుడు గడ్డం భూమారెడ్డి పోటీలను ప్రారంభించారు. ద్వితీయ స్థానంలో ఊట్‌పల్లి 2, తృతీయ స్థానంలో కోనాపూర్, నాలుగవ స్థానంలో భూషణరావుపేట జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు రు. 10వేలు, రన్నర్ జట్టుకు రు. 6 వేల చొప్పున గడ్డం భూమారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కొండ అమర్, అంబటి రవి, స్మారక కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వేసవిలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

మల్లాపూర్, ఫిబ్రవరి, 25 : మండలంలోని మొగిలిపేట గ్రామంలో వేస విలో మంచినీటి సమస్య ఉండకుండా ట్యాంకర్ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు వనతడుపుల రమణచారి అన్నారు. ఆదివారం గ్రామంలో వేసవిలో మంచి నీటి సమస్య పరిష్కరించేందుకు స్వంత డబ్బులతో ట్యాంకర్ ద్వారా మంచి నీటిని సరఫర చేయడానికి ఏర్పాటు చేసిన దానిని నాయకులు ప్రారంభించారు. అనంతరం వనతడుపుల రమణచారిని గ్రామస్థులు శాలువాతో సన్మానించారు. నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ

కోరుట్ల, ఫిబ్రవరి, 25 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రను అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, నిజామాబాదు పార్లమెంటరీ బీజేపీ ఇన్‌చార్జి రమణీ అన్నారు. పట్టణంలోని రాంనగర్ ప్రాతంలోని బీజేపీ నాయకుడు రుద్ర శ్రీనివాస్ గెస్టు హౌజ్‌లో విజయ సంకల్ప యాత్ర కరపత్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటుకు కార్యకర్తలతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేయడానికి విజయ సంకల్ప యాత్ర రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని అన్నారు. కోరుట్ల పట్టణంలో నిర్వహించే కార్నర్ మీటింగ్‌లో బీజేపీ జాతయ ఉపాధ్యక్షురాలు డీకే ఆరుణ, మధ్యప్రదేష్ రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జి మురళీధర్ రావు, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, రాకేష్ రెడ్డి, నిజామాబాదు ఎంపీ అర్వింద్‌లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.

**కోరుట్ల రూరల్ :** మండలంలోని జోగినిపల్లి గ్రామం నుంచి బీజేపీ విజయ సంకల్ప యాత్ర ఈ నెల 26న మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుకుంటుందని బీజేపీ మండల అధ్యక్షుడు, చిన్నమెట్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు పంచరి విజయ్ కుమార్, యూసఫ్‌నగర్ మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారం గౌడ్ ఆదివారం తెలి పారు. మండలంలోని జోగినిపల్లి గ్రామ శివారులోని నంది విగ్రహానికి ప్ర త్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జాతీయ నాయకులకు మండల నాయకులు స్వాగతం పలికి ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు.

**మెట్‌పల్లి :** బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్‌ల్లో బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి నిజామాబాద్ పార్లమెంట్ ప్రబారి వెంకటరమణి, విస్తారక్ రాంప్రభాకర్‌లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఔర్ ఎక్ బార్ బీజేపీ సర్కార్ నినాదంతో పదేళ్లలో కేంద్రంలో పీఎం మోదీ నేతృత్వంలో సాధించిన విజయాలు, సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు నవీన్, యాదగి రిబాబు, బాయి లింగారెడ్డి, సంకేట విజయ్, గంగాధర్, సౌజన్య, సునీత పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

## సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు స్పందన

కోరుట్ల, ఫిబ్రవరి 25 : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం ఈ అబ్యాస్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ అంతర్ రాష్ట్ర స్థాయి కలాం సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్టుకు విశేష స్పందన లభించింది. 3వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టెస్టు నిర్వహించగా అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్ని ప్రతిభ కపరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ తుమ్మన్నపల్లి సత్యనారాయణ, సంస్థ సీఈవో ఫణీ పవన్, అకాడమీ మేనేజర్ మణికంత తెలిపారు. ఈ సందర్భంగా అకాడమీ మేనేజర్ మణికంత, సీఈవో ఫణీ పవన్ మాట్లాడుతూ మొదటి లెవల్ తెలంగాణ వ్యాప్తంగా 225 పాఠశాలలో 45,000 మంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన 16,000 మంది విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. 2వ లేవల్ పరీక్షలు ఏక కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో అత్యంత ప్రతిభ కనపరిచిన 1,2,3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏప్రిల్ 13న బాగ్య నగరంలోని భారతీయ విద్యా భవన్‌లో జరిగే అవార్డు పంపిణీ కార్యాక్రమంలో బహుమతులతో పాటు ప్రశంసా ప్రత్నాలను పంపిణీ చేయన్నుట్లు తెలిపారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు 25 పాఠశాలలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాల కరస్పాండెంట్‌లు, నిర్వహకులు రవి ప్రసాద్, రామారావు రావు, ప్రసాద్ గౌడ్, ఆకుల రాజేష్ బండి మహదేవ్, ప్రిన్సిపల్ గంగధ ర్, మనోజ్ కుమార్‌లతో పాటు ఈ అభాస్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రశ్న పత్రం ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

## సామాజిక సేవ అభినందనీయం

వేములవాడ, ఫిబ్రవరి 25 : సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర క్షేత్ర ఆర్య వైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం ఆధ్వర్యంలో ఆధునీకీకరించిన వాసవి కల్యాణ మండపం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సం ద ర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం దూర ప్రాంతాల నుంచి వేములవాడకు వచ్చే యాత్రికుల కోసం ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో ఆధునిక సౌకర్యాలతో వసతి కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రుద్రంగి, ఫిబ్రవరి 25: రుద్రంగి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ మహేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

## బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25: ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల్లోని కాంగ్రెస్ బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, పార్టీ పటిష్టతకు పాటు పడాలని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కష్టపడి పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు

పట్టించుకోని అధికారులు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 25 : నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా మట్టి దందా నడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని ఉన్న వరుద కాలువలు, గుట్టల వెంటా ఉన్న మట్టిని అక్రమంగా వ్యాపారస్థులు జోరుగా పట్టణాలకు తరలిస్తూ ట్రిప్పుకు రూ. 1500ల నుంచి రూ. 2000సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. అక్రమ వాపారస్తులు రాత్రి పగలు తేడా లేకుండా దళా రులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వం భూములు, వరుద కాలువ నుంచి మట్టిని జేసీ బీలతో తవ్వుతూ యథేచ్ఛగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నారు. అక్రమంగా తరలిస్తున్న మట్టికి అడ్డుకట్ట వేయాల్సిన మైనింగ్, ఇరిగే షన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలు వెలువడుతు న్నాయి. మండలంలోని విట్టంపేట గ్రామ శివారులోని వరుద కాలువ వెంట ఉన్న మట్టిని జేసీబీ సహాయంతో తవ్వి రాత్రి సమయాల్లో సుమారు 30 ట్రా క్టర్లతో రోజు 300 ట్రిప్పులను సరఫరా చేస్తున్నారు. అక్రమంగా తరలిస్తూ మట్టిని వెల్లుల్ల గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం సమీపంలోని వ్యవసాయ భూమికి తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టిని తరలిస్తున్నట్లు ఇరిగేషన్ డీఈకి తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నా రు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈని వివరణ కోరగా మట్టి తరలిస్తున్న విషయం తన దృష్టికి రాలేదని, అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న మట్టి వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25: క్రీడలతో స్నేహ భావం మెరుగు పడడంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతోందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు తండ్రి వాసుదేవరావు స్మారకార్థం ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఆటలు దోహదపడుతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ రేణుక, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, సీఐ శశిధర్‌రెడ్డి ఉన్నారు.

## ముదిరాజ్‌లకు కాంగ్రెస్ సర్కారు అండ

● ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఫిబ్రవరి 25 : ముదిరాజ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నార. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సారార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో బీసీ బిడ్డగా తనను ఆద రించి గెలిపించుకున్నారని ఆదరాభిమానాలు మరిచిపోలేనని అన్నారు. గత ప్రభుత్వం ముదిరాజ్‌లను విస్మరించిందని కనీసం ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వ లేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు సూరమ్మ చెరువును కేవలం ఎన్నికల కోసమే వాడుకుని ఓట్లు దండుకున్నారని రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మేడిపల్లి, బీమారం, కథలాపూర్ మండలాల వరప్రదాయినిగా ఉన్న ఈ చెరువు పనులను పూర్తి చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి చేసి ప్రజా పాలన అని నిరూపించుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ నేతృత్వంలోని కేసీఆర్ నియంత పాలనను ప్రజలు అంతం చేసి పాతాళంకు తొక్కిపెట్టారని అన్నారు. ముదిరాజ్‌లను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం హామీ నిలబెట్టుకుంటుందన్నారు. బస్టాండ్ నుంచి ఫంక్షన్ హాలు దాకా డీజే చప్పుడుతో ర్యాలీగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు గండి నర్సయ్య, కోశాధికారి పొన్నం నరేందర్, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, బైర దేవ్, చెదలు సత్యనారాయణ, గడ్డం స్వామిరెడ్డి, వాకిటి రాజరెడ్డి, సత్యనారాయణ, కల్లెడ గంగాధర్, చిన్నారెడ్డి, అల్లకుంట లింగం గౌడ్, పులి హరిప్రసాద్ పాల్గొన్నారు.



కథలాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## బాధితుడికి ఆర్థిక సహాయం

మల్యాల, ఫిబ్రవరి 25: మండలంలోని మద్దుట్లకు చెందిన వంగల వంశీ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా మన నేస్తం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహయం అందించారు. బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రిలో రూ.5500 నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి లవన్‌కుమార్, చిట్యం భూమన్న, బొజ్జ నర్సయ్య, కీసరి సాయిచంద్, సతీష్, రాకేష్ ఉన్నారు

## సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి

మల్లాపూర్, ఫిబ్రవరి, 25 : గ్రామాల అభివృద్ధి సమష్టి కృషి తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని వేంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిన నిధులతో మండలంలోని గ్రామాల్లో కొన్ని రోజులుగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్ నియామకంపై హర్షం

జగిత్యాల, ఫిబ్రవరి 25 (జగిత్యాల టౌన్): తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఐజేయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే జగిత్యాల జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు సురేందర్, ఇమ్రాన్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపాల చారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస రావు, ప్ర దీప్ కుమార్‌లు సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంత గానో మేలు జరుగుతుందన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

జగిత్యాల, ఫిబ్రవరి 25 (జగిత్యాల టౌన్): జగిత్యాల జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆదివారం నేత్ర వైద్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని 19 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు అందజేశారు. అనంతరం రోగులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు విజయ్, నాయకులు ప్రభాకర్, మల్లేష్, రాజు ఉన్నారు. అలాగే ఇటీవల జిల్లా వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టిన వాణి ఆదివారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం గజ్వేల్ సీనియర్ వైద్యుగు, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డిని ఆయన నివాసంలో సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

## అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

మల్యాల, ఫిబ్రవరి 25: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో జరుగుతున్న అవినితి, అక్రమాలపై దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని హిందూ వాహని నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఏఈవో అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇంటి దొంగలు, డిప్యూటేషన్ల రద్దు తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దేవస్థానం పరిధిలోని ప్రతి విభాగంపై విచారణ జరుపుతే అక్రమాలు బయటపడు తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోల రవీందర్, సురేందర్, అరవింద్, వాసు, వికాస్ ఉన్నారు

## కామ్రేడ్ కండకుట్ల గంగారాంకు నివాళి

కోరుట్ల, ఫిబ్రవరి 25 : పట్టణంలోని సి.ప్రభాకర్ భవనంలో ఆదివారం కామ్రేడ్ కండకుట్ల గంగారాం వర్ధంతి వేడుకలను సిపిఐ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కండకుట్ల గంగారాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళను అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల కొరకు చేసిన పోరాటాంను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓటరీకారి శ్రీనివాస్, సుతారి రాములు, ఎన్నం రాధ, ఎస్కే బాబు, ఎండి రహీం, గుండేటి పోశెట్టి, సామల రాజేశం, దాసరి మనోహరి, అందే వంశీకృష్ణ, రామయ్య, రామకృష్ణ, కోక్కుల గంగాధర్, నరేంధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నరు.

## హోరాహోరీగా ఎడ్ల బండ్ల పోటీలు

వెల్గటూర్, ఫిబ్రవరి 26: జగదేవ్‌పేటలో శ్రీ నగారా వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం ఎడ్ల బండ్ల పోటీలను హోరా హోరీగా నిర్వ హించారు. ఉదయం ఆలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, రక్షాబంధన సూత్రన, రుత్విగ్వరణము, కుల దేవత స్థాపణ, అంకురార్పణ, దీక్ష వస్త్రాలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి ద్యావనపల్లి లక్ష్మి గంగన్న దంపతులు పావు తులం బంగారం అందజేశారు. రెండవ బహుమతి ఏలేటి లక్ష్మి దేవేందర్‌రెడ్డి దంపతులు పది తులాల వెండిని బహుకరించారు. మూడవ బహుమతిని బచ్చల పుష్ప తిరుపతి దంపతులు ఎనిమిది తులాల వెండిని అందజేశారు. అనంతరం రుషేంద్రమణి బాపురెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలో వాగు ఒడ్డున ఉన్న పురాతన ఊర పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం మార్గం వారి కుటుంబ సభ్యులు 50 వేల రూపాయల నగదును నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. దాతలకు పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.